క్లుప్తంగా

దరఖాస్తుల ఆహ్వానం

కాటారం: మండలంలోని దామెరకుంటలో గల తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల కళాశాలలో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో మిగిలిన సీట్లను భర్తీ చేయడానికి ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ రజిత ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీసీ, బైపీసీ విభాగాల్లో సీట్లు ఖాళీగా ఉన్నట్లు పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థినులు రూ.100 చెల్లించి ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ నెల 31 వరకు గడువు ఉందని అర్హులైన విద్యార్థినులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

నాణ్యమైన విత్తనాలు విక్రయించాలి



శాయంపేట: మండలంలోని ఫర్టిలైజర్ షాపుల యజమానులు నాణ్యమైన విత్తనాలు విక్రయించాలని ఏఓ గంగాజమున అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఫర్టిలైజర్ షాపులను ఆకస్మిక తనిఖీ చేసి రికార్డులను, విత్తనాలను, ఎరువులను పరిశీలించారు. అనంతరం విత్తనాల కొనుగోలు రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రైతులు విత్తనాలు కొనుగోలు చేసిన అనంతరం రసీదు తీసుకోవాలన్నారు. లైసెన్స్ కలిగిన డీలర్ వద్దనే విత్తనాలు కొనుగోలు చేయాలని, అనామకుల వద్ద కొనుగోలు చేయొద్దని సూచించారు. బిల్లును జాగ్రత్తగా దాచిఉంచాలని అన్నారు. గ్రామాల్లో విడివిత్తనాలు లేదా నకిలీ విత్తనాలు విక్రయించినట్లు అనుమానమొస్తే వెంటనే వ్యవసాయశాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

మహిళలు స్వయంకృషితో ఎదగాలి



శాయంపేట : మహిళలు స్వయంకృషితో ఎదగాలని ఎంపీటీసీ బత్తిని రజిని అన్నారు. మండలంలోని గట్లకానిపర్తి గ్రామంలో ప్రజ్వల్ ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ మహిళా సాధికారత ఆధ్వర్యంలో ఫీల్డ్ ఫెసిలిటర్ కల్పన 20మంది మహిళలకు జన శిక్షణ సంస్థాన్ సహకారంతో మూడు నెలల టైలరింగ్ కోర్సును పూర్తిచేసి సోమవారం సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా రజిని మాట్లాడుతూ.. మహిళలు ఆర్థికంగా ఎదగాలని, అందరికీ ఆదర్శంగా నిలువాలని అన్నారు. కుట్టుశిక్షణ పొందిన పత్తిపాక మహిళా సంఘం సభ్యులకు జీవనోపాధి కోసం ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల యూనిఫాం కట్టేందుకు ఉపాధి కల్పించడం జరిగిందని అన్నారు.

చికిత్స పొందుతున్న యువకుడి మృతి

మల్హర్: మండలంలోని అన్సాన్‌పల్లి గ్రామానికి చెందిన నరేష్(35) అనే వ్యక్తి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. కొయ్యూరు ఎస్సై నరేష్ తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన నరేష్ ఈనెల 21 సాయంత్రం 5 గంటల సమయంలో అతడి ఇంటి వద్ద ఉన్న మామిడి చెట్టు పైకి ఎక్కి మామిడి కాయాలు కోస్తున్నాడు. ఈ క్రమంలో ప్రమాదవశాత్తు చెట్టుపై నుంచి జారీ కింద పడటంతో మెడ భాగంలో బలమైన గాయమయింది. గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం భూపాలపల్లి 100 పడకల ఆస్పత్రికి తరలించారు. మెరుగైన చికిత్స కోరకు హైదరాబాదులోని గాంధీ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు. బావమరిది రాజబాబు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

నెహ్రూకు ఘన నివాళి



శాయంపేట : భారతదేశ మొదటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ వర్ధంతిని మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాయలంలో సోమవారం నిర్వహించారు. పార్టీ మండల అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. నెహ్రూ ఆశయాలను కొనసాగించాలని కోరారు. నాయకులు అబ్బు ప్రకాశ్‌రెడ్డి, మల్లాజీ, చిందం రవి, కృష్ణమూర్తి, సాంబయ్య, భాస్కర్, సుధాకర్‌రావు, కుమారస్వామి పాల్గొన్నారు.



టేకుమట్ల: బందోబస్తు నిర్వహిస్తున్న పోలీసులు



మొగుళ్లపల్లి: పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న తహసీల్దార్ సునీత



రేగొండ: పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న డీఎస్పీ సంపత్‌రావు



పోలింగ్ సరళిని పరిశీలిస్తున్న డీఎస్పీ సంపత్ రావు

ముగిసిన ఎమ్మెల్సీ పోలింగ్

చిట్యాల: పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు మండల కేంద్రంలో సోమవారం ప్రశాంతగా జరిగినట్లు తహసీల్దార్ ఖాజా మోహియొద్దీన్, ఎంపీడీఓ జయశ్రీ తెలిపారు. మండలంలో 1558 మంది పట్టభద్రులు ఓటు హక్కును నమోదు చేసుకోగా అందులో 1152 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎన్నికలకు కలెక్టర్ భవేష్‌మిశ్రా, డీఎస్పీ సంపత్ రావులు వేరువేరుగా సందర్శించి ఎన్నికల సరళిని పరిశీలించారు. వారి వెంట సీఐ మల్లేష్, ఎస్సై శ్రావణ్‌కుమార్, సెకండ్ ఎస్సై శాఖాన్, పంచాయతీ కార్యదర్శి రవికుమార్ తదితరులు ఉన్నారు.

పోలింగ్ సరళిని పరిశీలించిన కలెక్టర్,డీఎస్పీ

గణపురం: మండలకేంద్రంలో సోమవారం జరిగిన ఎమ్మెల్సీ ఉప ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. మండలంలో 1781 ఓట్లు ఉండగా 1325 ఓట్లు పోలైనట్లు ఎన్నికల అధికారి తెలిపారు. పోలింగ్ కేంద్రాన్ని కలెక్టర్ భవేష్‌మిశ్రా సందర్శించి పోలింగ్ సరళిని పరిశీలించారు. పోలింగ్ కేంద్రంలోని 220, 221 పోలింగ్ బూత్‌లలో చేసిన ఏర్పాట్లను పరిశీలించి ఓటర్లతో మాట్లాడారు. భూపాలపల్లి డీఎస్పీ అవిరినేని సంపత్ రావు పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి భద్రత ఏర్పాట్లను పరిశీలించారు. వీరి వెంట స్థానిక తహసీల్దార్ మురళీధర్ రావు, ఎంపీడీఓ భాస్కర్, ఎస్సై సాంబమూర్తి పాల్గొన్నారు.

భూపాలపల్లి రూరల్: ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా తెలంగాణ రాష్ట్ర దివ్యాంగుల సంస్థ మాజీ చైర్మన్ కేతిరెడ్డి వాసుదేవరెడ్డి భూపాలపల్లి జెడ్పీ హైస్కూల్‌లోని పోలింగ్ కేంద్రంలో అతడి సతిమణితో కలిసి ఓటు హక్కు వినియోగించుకున్నారు. అనంతరం పోలింగ్ కేంద్రం బయట పార్టీ కార్యకర్తలతో మాట్లాడారు. బీఆర్ఎస్ అభ్యర్థి రాకేశ్‌రెడ్డి గెలుపుపై ధీమా వ్యక్తం చేశారు. అలాగే పట్టణంలోని ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాలను ఎమ్మెల్యే సత్యనారాయణరావు సందర్శించారు. ఓటింగ్ సరళిని కాంగ్రెస్ నాయకులను అడిగి తెలుసుకున్నారు. ప్రజల తరుపున ప్రశ్నించే వ్యక్తి తీన్మార్ మల్లన్న గెలుపు ఖాయమని, నియోజకవర్గం నుంచి అత్యధిక మెజార్టీ మల్లన్నకు రాబోతున్నదని ధీమా వ్యక్తం చేశారు.

మొగుళ్లపల్లి: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన ఎమ్మెల్సీ పట్టభద్రుల పోలింగ్ ప్రశాతంగా ముగిసింది. మండలంలో 1488 ఓట్లు ఉండగా 1125 మంది పట్టభద్రులు ఓటు హక్కును వినియోగించుకున్నట్లు ఎన్నికల అధికారి హుస్సేన్ తెలిపారు. పోలింగ్ కేంద్రాలను తహసీల్దార్ సునీత, చిట్యాల సీఐ మల్లేష్ సందర్శించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఎస్సై అశోక్ సిబ్బందితో కలిసి బందోబస్తు నిర్వహించారు.

రేగొండ (కొత్తపల్లిగోరి): మండలంలో సోమవారం జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. మండలంలో 1973 మంది ఓటర్లు ఉండగా అందులో 1450 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఓటు వినియోగించుకున్న వారిలో 968 మంది పురుషులు, 482 మంది మహిళలు ఉన్నారు.

కొత్తపల్లిగోరి మండలంలో 770 ఓటర్లు ఉండగా 550 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఓటు వినియోగించుకున్న వారిలో 368 మంది పురుషులు, 182 మంది మహిళలు ఉన్నారు. మండలంలోని పోలింగ్ కేంద్రాలను డీఎస్పీ సంపత్ రావు పరిశీలించారు.

టేకుమట్ల: మండల కేంద్రంలో సోమవారం పట్టభద్రుల ఎమ్మెల్సీ పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. మండలంలో మొత్తం 940 మంది పట్టభద్రులు ఉండగా 697 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. 74శాతం ఓట్లు నమోదు కాగా పోలింగ్ కేంద్రంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు.



చిట్యాల: పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్ భవేష్‌మిశ్రా



మొగుళ్లపల్లి: ఓటు వినియోగించుకున్న పట్టభద్రులు





టేకుమట్ల: సిరా సింబల్ చూపుతున్న యువతి

స్వతంత్ర అభ్యర్థి సంతోష్ నాయక్



రేగొండ: ఓటు హక్కు వినియోగించుకున్న ఆర్మీ మేజర్ శంకర్



భూపాలపల్లి రూరల్: వాసుదేవరెడ్డి దంపతులు



రేగొండ (కొత్తపల్లిగోరి) : పోలింగ్ కేంద్రం వద్ద బారులుదీరిన ఓటర్లు



కలెక్టరేట్‌కు చేరుకున్న బ్యాలెట్ బ్యాక్సులు



పోలింగ్ కేంద్రాలను పరిశీలిస్తున్న కలెక్టర్



ఓటు హక్కు వినియోగించుకున్న అదనపు కలెక్టర్



భూపాలపల్లి అర్బన్: కలెక్టరేట్‌కు చేరుకున్న బ్యాలెట్ బ్యాక్స్‌లు



భూపాలపల్లి రూరల్: వివరాలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే గండ్ర



చిట్యాల: పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన డీఎస్పీ సంపత్‌రావు



భూపాలపల్లి అర్బన్: పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్

ఆటలు ఆడేదెలా?



తుప్పు పట్టిన క్రీడా సామగ్రి



కనుకునూర్‌లో చెట్లతో నిండిన క్రీడా ప్రాంగణం

- నిరుపయోగంగా క్రీడా ప్రాంగణాలు
- మైదానంలో పెరిగిన పిచ్చిమొక్కలు

మహాముత్తారం: గత ప్రభుత్వం ఎంతో ఆర్భాటంగా ప్రారంభించిన తెలంగాణ క్రీడా ప్రాంగాణాలు నిరుపయోగంగా ఉన్నాయి. వీటి ఏర్పాటులో గత ప్రభుత్వం నిబంధనలు పాటించలేదనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. అరకొర సౌకర్యాలతో నామమాత్రంగానే పనులు చేపట్టారు. దీంతో అవి వాడకంలో లేకుండా పోతున్నాయి. మండలంలో 24 గ్రామపంచాయతీల పరిధిలో క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేశారు. ప్రతీ క్రీడా ప్రాంగణం కనీసం 20 గుంటల భూమిలో ఏర్పాటు చేయాలనే లక్ష్యం పెట్టుకోగా ఆ నిబంధనలు పాటించలేదు. మైదానంలో ఖోఖో, వాలీబాల్, లాంగ్‌జంప్, వ్యాయమం కోర్టులు ఏర్పాటు చేయాల్సి ఉంది. అలాంటివి ఏమీ లేకుండా కోర్టులు మాత్రమే వేశారు. ఒక్కో వాలీబాల్ కోర్టు 26 మీటర్ల పొడవు 15మీటర్ల వెడల్పు ఉండాల్సి ఉండగా నిబంధనలు పాటించలేదు. ఒక్కొక్క క్రీడా ప్రాంగణానికి రూ.2లక్షల వరకు వెచ్చించి ఎన్ఆర్ఈజీఎస్ కింద పనులు చేశారు. కాని ప్రాంగణాలు నిరుపయోగం కావడంపై ప్రజలు అసంతృప్తి చెందుతున్నారు.

‘ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదు’



మాట్లాడుతున్న ప్రభాకర్‌రెడ్డి

కాటారం: మంత్రి శ్రీధర్‌బాబుపై బీజేపీ నాయకులు గోమాసే శ్రీనివాస్, చల్ల నారాయణరెడ్డి చేసిన వ్యాఖ్యలు అసత్యమని అలాంటి అనుచిత వయ్యఖ్యలు చేస్తే ఊరుకునేది లేదని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్‌రెడ్డి, ఎంపీపీ పంతకాని సమ్మయ్య అన్నారు. మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి బీజేపీ నాయకులు చేసిన ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. చల్ల నారాయణరెడ్డి తన రాజకీయ ప్రస్థానం దివంగత నేత శ్రీపాదరావుతో మొదలుపెట్టి, మంత్రి శ్రీధర్‌బాబు ద్వారా అనేక పదవులు పొంది వారిపైనే విమర్శలు చేయడం శోచనీయం అన్నారు. నారాయణరెడ్డి రాజకీయ స్వలాభం కోసం పూటకో పార్టీ మారుతూ ప్రజల్లో ఉనికిని కోల్పోయి మతిస్థిమితం లేకుండా మాట్లాడుతున్నారని విమర్శించారు. పదవిలో ఉన్నప్పుడు ఏ రోజు రైతుల కష్టాలు ఎరుగని నారాయణరెడ్డి ఇప్పుడు రైతులపై మొసలి కన్నీరు కార్చడం హాస్యాస్పదకం అన్నారు. ఈ సమావేశంలో యూత్ అధ్యక్షుడు చీమల సందీప్, మహిళా అధ్యక్షురాలు జాడి మహేశ్వరీ, తెప్పెల దేవేందర్ రెడ్డి, ఆంగోతు సుగుణ, అంగజాల అశోక్, కొట్టె ప్రభాకర్, కుంభం రమేశ్, దబ్బెట రాజేశ్, ఎలుబాక సుజాత, మొగిలి, శ్రీకాంత్, కిరణ్ పాల్గొన్నారు.

అక్రమంగా పశువుల తరలింపు



పోలీసులు పట్టుకున్న పశువులు

వెంకటాపురం(కె): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం నుంచి హైదరాబాద్‌కు డీసీఎం వ్యాన్‌లో పశువులను అక్రమంగా తరలిస్తుండగా మండల కేంద్రంలో పోలీసులు పట్టుకున్న సంఘటన సోమవారం చోటు చేసుకుంది. వెంకటాపురం ఎస్సై అశోక్ తెలిపిన సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. సోమవారం మండల కేంద్రంలోని శివాలయం సమీపంలో వాహన తనిఖీలను నిర్వహిస్తుండగా చర్ల మండలం నుంచి వెంకటాపురం వైపునకు వస్తున్న డీసీఎం వ్యాన్‌ను ఆపి తనిఖీ చేసినట్లు తెలిపారు. కాగా ఈ వ్యాన్‌లో అక్రమంగా రెండు లక్షల ఎనభై వేల రూపాయల విలువ గల 26 పశువులను తరలిస్తున్నారని పేర్కొన్నారు. దీంతో పశువులను తరలిస్తున్న వ్యక్తులను అదుపులోకి తీసుకోని విచారించగా వెంకటాపూర్ మండలానికి చెందిన సైయ్యద్ ఇర్షాద్, పాల్వంచకు చెందిన సయ్యద్ గౌస్‌లు చర్ల మండలం నుంచి పశువులను తీసుకువస్తున్నట్లు తెలిపినట్లు పేర్కొన్నారు. పశువులను పాల్వంచ గోశాలకు తరలించి కేసు నమోదు చేసినట్లు ఎస్సై వెల్లడించారు.

పోగొట్టుకున్న సెల్‌ఫోన్లు అందజేత



సెల్‌ఫోన్ అందజేస్తున్న ఎస్సై అభినవ్, సిబ్బంది

కాటారం: కాటారం పోలీస్‌స్టేషన్ పరిధిలో పోగొట్టుకున్న రెండు సెల్‌ఫోన్లను రికవరీ చేసి పోలీసులు సోమవారం బాధితులకు అందజేశారు. నరిగె నిర్మల, పాగె రవీందర్ ఇటీవల సెల్‌ఫోన్‌లను పోగొట్టుకున్నారు. పోలీసులకు సమాచారం అందించి సీఈఐఆర్ పోర్టల్‌లో వివరాలు నమోదు చేయించుకున్నారు. పోర్టల్‌ను ఉపయోగించి బాధితులు పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌లను గుర్తించినట్లు ఎస్సై మ్యాక అభినవ్ తెలిపారు. పోలీసులు తమ సెల్‌ఫోన్‌లు గుర్తించి ఇవ్వడంతో బాధితులు హర్షం వ్యక్తం చేసి ఎస్సై, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

చేయూత



సాయం అందజేస్తున్న పదోతరగతి స్నేహితులు

ఆత్మకూరు : తమతో కలిసి చదువుకున్న మిత్రులు వివిధ కారణాలతో మృతిచెందగా వారి కుటుంబాలను స్థానిక జెడ్పీహెచ్ఎస్‌లో 1998–99 సంవత్సరంలో పదోతరగతి చదువుకున్న పూర్వవిద్యార్థులు అండగా నిలిచారు. మండల కేంద్రానికి చెందిన ఎండి.సాదిక్, రంగాపురం శ్రీను, మడిశెట్టి శ్రీను, పెండ్యాల అనిత, పార్శ సరిత ఇటీవల వివిధ కారణాలతో మృతిచెందారు. కాగా వారి కుటుంబాలను పరామర్శించి రూ.లక్ష ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో వడ్డెపెల్లి ప్రసాద్, రేమిడి శ్రీధర్, ఆకుల తిరుపతి, వెల్దె కపిల్, మిరియాల కుమార్, వంగర భాస్కర్, శంకర్, రాజు ఉన్నారు.

రమాబాయి అంబేడ్కర్ వర్ధంతి



చిత్రపటానికి పూలమాల వేస్తున్న నాయకులు

శాయంపేట : మండలంలోని పత్తిపాకలో పూలే యువజన సంఘం ఆధ్వర్యంలో సోమవారం రమాబాయి అంబేద్కర్ వర్ధంతిని సోమవారం నిర్వహించారు. అంబేద్కర్ విద్యార్థి సమాఖ్య జిల్లా అధ్యక్షుడు నాగుల పవన్‌కల్యాణ్ ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పూలే యువజన సంఘం అధ్యక్షురాడు చెల్పూరి శ్రీకాంత్, ఏబీఎస్ఎఫ్ జిల్లా సహాయకార్యదర్శి బాబు రజని, మిథున్, చిన్ను, జయ, శ్యామల, పాపయ్య పాల్గొన్నారు.